తిరుమల రాఘవాచార్య, బుక్కపట్నం

చిత్రరథవీథి

బెజవాడ,1920

Record no. 184

Tirumala Rāghavācārya,

Bukkapaṭnaṃ

Citrarathavīthi

Bejavāḍa, 1920

Record no. 184

Bibliographic Record Target

తిరుమల రాఘవాచార్య, బుక్కపట్నం.

చిత్రరథవీథి / బుక్కపట్నం తిరుమల రాఘవాచార్య విరచితము.-1. కూర్పు.-
బెజవాడ :
శ్రుతి ధర్మ సంజీవనీ ముద్రాక్షరశాల,1920.

(1), 18 p. ;21 cm.

Record no. 184

Tirumala Rāghavācārya, Bukkapaṭnaṃ.

Citrarathavīthi / Bukkapaṭnaṃ Tirumala Rāghavācārya viracitamu.-1. kūrpu.- Bejavāḍa : Śruti Dharma Sañjīvanī Mudrākṣaraśāla,1920.

(1), 18 p. ;21 cm.

Record no. 184

10304

10304

విజ్ఞప్తి.

దశవిధనాటకములలో నిది వీధినాఁబడునది. దీని నొక సమర్థుఁడైన నటుఁడు రెండు గంటల కాలములోఁ బదర్శింప నగును. నాటకవిద్యయందుగల యభిమానముననే దీని వ్రాసితినిగాని, కవిత్వనైపుణ్యముగలిగి కాదు. నాట్యవిద్యా పరిశ్రమగలవారు దీనిం దగురీతి మన్నింతురని ప్రార్థించువాఁడను. ప్రదర్శనా కుతూహలు లేదేని సహాయము వొందదగుననియు విన్నవింతును. ఇందలి దోషములు తెలిపిన వందనములతో నందుకొని సవరించుకొందును. అదిగాక; రసజ్ఞులెట్లును గుణగ్రహణపారీణులే గదా!

కొత్తపేట, } ఇట్లు సుజనవిధేయుఁడు,
బెజవాడ. } బుక్కపట్నం తిరుమల రాఘవాచార్యులు.

శ్రీరస్తు.

చిత్రరథవీథి

శ్రీమంతుండై యెల్లర
కామితములఁదీర్చి దర్పకజ్వరితులకున్
సేమంబొనగూర్చెడు నా
సామంతుండైన వేల్పు జగముల నేలున్॥

(నాందియైనంతనే సూత్రధారుఁడు ప్రవేశించి)

కళ్యాణ కల్పవల్లియైన యీరంగమండపము నలంకరించిన నాట్యకళా విశారదులైన యీ రసికవరుల సాన్నిధ్యంబున నేఁ జిత్రరథవీథియను రూపకము ప్రయోగింతు. హృద్యానవద్యంబైన దీనిని మీరు సలక్షణంబుగ నుండఁ జూతురుగాక.

ఇయ్యది స్వారోచికిం జనకుఁడైన చిత్రరథుఁడను గంధర్వరాజకుమారుని యపూర్వవర్తనముం ప్రబోధించునట్టిది.

దీనిని,

గీ॥ రాఘవాచార్యుడు రచించె రమ్యఫణితి
నల వరూధినీ పాణిగ్రహణము కొఱకు
సీలరు చిత్రరథుండు రహస్యగతుల
యత్నమొనరించు తెఱఁగెల్ల ననువుపడఁగ॥

(తెరలో) ఔరా! విఘ్నపతీ! నీకు నమస్కారము. నాకడ్డుపడకుము. ఇదిగో॥

గీ॥ కుడుములుండ్రాళ్ళు నిత్యము గొంకువడక
నీకు నేసమర్పింతు నవ్యాకులముగ
నా ప్రయత్నము నెరవేరునటుల నీవు
తోడుపడ నిను వేడుకొందును గణపతి!.

సూత్ర—ఆ! లేతనైన తియ్యమామిడి చివుళ్ళ నాహారించి పికములును, నానావిధమధుపానమున మత్తిల్లియుండు షట్పదములును చెలరేగి రుతములు సలుపుచుండు నీ వసంతకాలము చిత్రరథునివంటి కాముకులకు

చిత్రవర్తనవిధానముల బ్రబోధించుచుండుగదా. అదిగో, ఉచితవేష
ముతో చిత్రరథుఁడు ఇకఁబోయెద.

(నిష్క్రమించును.)

(అప్పుడు చిత్రరథుడు యథోచితముగా ప్రవేశించును.)

చిత్ర—విఘ్నేశ్వరుడు నన్ననుగ్రహించుగాక!

...ఓహో! ఇది ప్రకృతి ధర్మమేగదా.

గీ॥ ఆర్తిగుందునరుని హృదయంబు మిగుల
సంచలించుచు నేకార్య సరణియందు
స్థిరత నెగడదు కార్యసంసిద్ధికొఱకు
నెంతగా పాటువడవలె నీ జగమున॥

అందును అజేయమైన యీకామ పురుషార్థమునకు సంబంధమున్నంత వరకు వ్యాపారముల సిద్ధింగను దనుక సిద్ధులు సిద్ధులుకారు. సాధ్యులు సాధ్యులుకారు. గంధర్వులు గంధర్వులునుగారు...ఇసీ నా భాగ్యదోషము! నానాట నామనోవ్యథ, వర్ధిల్లెడుగాని వెనుబట్టదయ్యెను...ఎంత శాంతింతమన్నను, నాకనువుపడకుండె. ఈ విపరీత వ్యాపారమున కేదేని దుఃఖము భవిష్యద్దశ గాకపోయిన మేలే...నిద్రాహారములు లేవయ్యె- నిశ్చలత మొదటనే యెఱుఁగనైతిని- హా-

శా॥ ఇంటన్ నిల్వదు పాదమొక్క నిముసంబేమందు నమ్మేటి వా
ల్గంటిన్ నిర్జిత చంద్రబింబవదనన్ గంజాతపాణిద్వయిన్
గెంటెంపుం జలమారఁ గన్నది మొదల్ గేల్వట్టి పుష్పాస్త్రు నా
గొంటుంజందము వాపనెంతునది నాకుంగాక యుండెన్ గదా॥

ఏమిదుర్దశ! ఆ గంధర్వ నారీశిరోమణి నన్ను చూడనేచూడదు- చూచినంతనే వదనము వంచి- వెన్కకు మరలి- దూరముననుండు చెలులఁజేరి వెడలి పోవునేగాని యొక సమాధానమైన చెప్పదు- నాయెడనైనను దలపదు. కొన్ని దినంబులవరకు సిగ్గుననోయని తృప్తినొందితిని. అట్లయినను- ఇన్నాళ్లా! అనురాగమున్నయెడల... ఏమో ...ఏ సుంతయైనను నే నదృష్టవంతుడ గానైతిని.

శా॥ చేరన్వల్వదటంచు సల్పదుగదా చేసన్నయేనాడు, నే
లా రానయ్యెనటంచు నేత్రమున నాలాపింపదేమయ్యొ రూ
క్షారాగం బటువంటిబాసలకు నోచన్ లేదు కాబోలు- నా
కౌరా యేటికి నాకమర్త్యతను వీయార్తిం గృశింపంగదా॥

ఒల్లని వనితగదా- నాకేల యీ పరితాపము (వెదవివిరచి) హృదయమున కింతయేని సల్లాపమునకు ప్రస్తావమే లేదయ్యె ... అతిధూర్తుఁడు

మనసిజుఁడు. రూపరహితుడే. రూపవంతుల జిందరవందర సేయుటలో నింత వాఁడులేఁడు. వేల్పులయందునను లేఁడు.

ఉ॥ దుర్జనులన్ దహించు నలధూర్జటి మూడవ కంటిమంట యే
దుర్జను నేని దాకఁడు యథోచితవర్తనుఁ డగ్ని వెన్నున
తూర్జితరూక్షవీక్షణమునో యయ్య జడావళి బిల్కుమార్చు నీ
దుర్జయుఁడోకలంచు దమ త్రోవలపోయెడు నెట్టివారలన్॥

...వీనివలననేగదా యింత చపలత... వెఱ్ఱిజగము. వీడు కుసుమశరుడట. ...ఎంతో చక్కనివాడునట! ... శరీరమే లేదు... ఎక్కడిదీయందము!... ఎన్నఁడో ఉన్నరూపమునకా... ఇంతకును, మూర్ఖుఁడగు రక్కసుని భస్మాసురునొసరించి నెత్తిమీదికి తెచ్చుకొన్న శివుఁడుమాకు నిజమైన శాత్రవుడు. తానుచంపుటయేగాక, చచ్చినవారిచేత గూడ చంపించు. ఆదేమిదయయో కొందరు పీడించి సంతోషింతురు.... నిజముగ నీ కుసుమేషుని మాయఁడనుటకంటెమారకుఁడన్న సార్థకమగు.

అబ్బబ్బ! ఓ విషమశరా! నేను గంధర్వుండ. వ్యోమమార్గముననైనను గన్పడకుందువు. మాడుము నే గాంధర్వవిద్యాధుర్యుండను, ఒక్కపాట పాడెదను. ఆడెదను. విని కని యానందించిపొమ్ము. కేలుశట్టి గేలిసలుపకుము.

కేదారగౌళ—ఆది.

ఓ రతిపతీ - సారధృతిమతీ - చారురూప గుణసాగర - ధీమతి ॥ఓ ర॥

1. నీమతమేమో - నేనెఱుంగన్ -
కాముకసంఘము - ధృతిదొఱంగన్ -
నీమహితశరవితతి విసరంగన్ -
సేవమా నీకు నీమమా తెలుపుమో॥ఓ ర॥

2. ధరణినీకు నిష్టులుగలరా - వెరువనీకు నిష్ఠలుగలవా -
పరువు మరియాదలం గణింతువా -
పరమార్థము నీకు సుంతగలదా॥ ఓ ర॥

3. కుసుమశరుడవట నిజమేనా -
విసమాయుధముల విసమేనా - నూ -
దెసవిడుతువు తెంపిటులేనా -
అసదృశలావణ్యమున కిటుతగునా॥ ఓ ర॥

...ఛీ! వీడునన్ను బ్రతుకనీయడు. ఇన్నివిధముల వ్యథపెట్టువాడు వీడొక్కడే దయమాలినవాఁడు. ఓయీ! మరుఁడా వసూధినిచెంతకరుగజాలవో... ఓహో ఆమె రూపమున నెనలేనిది. నీవు రూపమున లేనేలేవు. ఆమె కంఠస్వరమాలకించిన పికములు నిన్నద్దెసకు గొంపోవఁ దిరస్కరించుఁగాఁబోలు...

నిజమే... వినిర్మలశ్యామలకోమలములగు నా పొలంతి శిరోజములంగన్న నీ యల్లెత్రాటి తేటిగమియందు టంకరింప నుపకరింపదు... అక్కలికి తళుకు చెక్కులు నంగులీయకములు, నవసహకారపల్లవముల నవఘళించును... మొగము ముందరవిందములకు చందముగలదా... నీలోత్పలదళములా విలాసపుం గొలుకులయెదుట జలించును...అశోకమెంతయగు నయ్యరుణాధరముచెంత ? ఋశుములు క్షీణించుగదా ఆ నఖములంగని. ఈ నవమల్లికావితతి యెబ్బంగి నిలువనోపును... నీ పంచాస్త్రత్వమందివ్విధమున నుపయోగపడమి నీవందు జనకయింద విందుగుడుచుచున్నావు... ఎంతకాలమైనది నీవు నా వెంటబడి. నన్నింక విడువుము.

మ॥ పరమాహ్లాదమువీర నత్తరుణికై బల్మారు నిచ్చోటనే
పరిహాసాస్పదభంగినుండక సనన్ భావింతు నన్నేటికిన్
జ్వరితున్ జేసెదు మూడుకన్నులిట జూపన్ రామి జృంభించెదో
హరునిన్ భక్తి భజింతు నేని నదియున్ బ్రాప్తించు నింతేటికిన్॥

...హుం. అట్టి మనోనైశ్చల్యమేయున్న నీపాటేటికి సంభవించు... నీకీ విషయములు క్రొత్తవియా?... భ్రాంతిపడిన నా హృదయమును గాక నిన్నన నేమిఫలము.

(తెరలో) చెలియలారా ఈ కురువకవృక్షమును జూడరేమే వాడిపోవుచున్నది.

చిత్ర—(ఉలికిపడి) ఆఁ అదిగో వివిధవిలాసభాసురసుశరీర. గున్నమామిడితెన్నున నయ్యెడ నడయాడుచున్నది. ఆనందజనకములగు నామె పలుకులసరికి చెదరుగదా నా మనోవనజము.

ఆహా చూచితీరవలయు నాబిబ్బోకవతి నిబ్బరంపుటొయ్యారము.

చ॥ నడకలరాజహంస గమనశ్రమ నైపదుగాని సుంతయున్
వడువున మారరంజని... రవంతయు నాయెడ గూర్మిజూపదే
యుడుపతిఫాల చూరగొనియున్నది నామది;... జారుకేశి యె
న్నెయ్యెడబ్రతిజూడ... నే సుకృతిహీనుడనే గద రాగవర్ధనీ !

(బొమలాడించుచు) మదప్రతేనుగు... ఆఁ... ఎగిరి ఎగిరి చిగురుటాకులు కోయుచున్నది... కోయనేగోసిన దెట్టకేలకు

క॥ ఆననలకు నబ్జానన
లేనడుమల్లాడ దుముకులీల నురమహో!
తోనన్నృత్యముసలిపెను
పూనినకంచుకము బిగువు పొగిలికొనంగన్॥

అంతియుకాదు.

ఉ॥ వేసవి వెన్క, మున్నధరబింబము దాకిన నత్తు భారముల్
బూను పిరుందు లమ్మొయి; నమూల్య విలాసపు టిక్కలైన యా
వీనల క్రేలుభూషలిటు, వేరువజామున, మందవాత సం
తానమునన్ జలించు నళినంబుల మాడ్కి సల్పు నృత్యమున్॥

ఓ... ఇది హంసయా, మయూరమా! తరుణము తప్పిపోయెను... క్షణము మిగిలిపోయెను.

గీ॥ తొఱఁగిన చెఱంగు నాచేతితో నొకింత
సుదతి లేతనవ్వులఁ బేర్మి చూఱగొనుచు
నదటునసవరించి సుఖము నందనైతి
కోరికలు మెండుగా యభాగ్యులకు ధరణి॥

ఎవరివలన నాసుందరికి రాయబారమంపుదమన్నను... ఏరీ తగినవారు. ఆమె యిష్టసఖులకు లంచమిత్తునా?... వారంగీకరించినను ఫలమేమి? దేవుడిష్టపడినగదా పూజారితో నవసరము... అయినను ఆశగదా! ప్రయత్నింతు... ఓ వరూధినీసహచరులారా!

గీ॥ ఆలకింప నర్ధింతు నాయార్తిసుంత । మీపగిది నేను నానితంబినిని జేరి
గున్నమామిడినీడల తిన్నెలపయి । నాడనెంతు మీదయకల్మి నబలలార॥

...ఇది మంచి యుపాయము. ఏదియైన వేసముధరించి యందువోవుదు. కామరూపప్రాభవుండనుగదా... ఒక చెలినై సంచరించిన... ఒక కలశముధరించి యామె భారమువహించి... ఏమియు నలజడివడనీయకుండ ప్రతిక్షణము ననుసరించియే వెనువెంటదిరుగుచు... ఆ! అనుమానింపదుగద!... గడుసుఁదనమున గోరంతయు గొఱంతలేనిది. మఱియు దూరదృష్టిగలది... అంతియగాదు

మ॥ పరిహాసంబునకైన నన్దలంచి సంభావింపదా యన్న నా
సరసీజానన కేను చాలనయితిన్ సారూప్య సంపత్తి; న
న్నొమ్మరగింపం దగదాయటన్న నెపుడున్ బూర్ణస్మృతింబోల్చు నా
వరబింబాధర, యెట్టులామెదరి నిల్వంజాలదున్ దైవమా॥

(చూచి) ఆ. ఇప్పుడొంటరిగనున్నది. లాభమేమి? నీటికుండల మోయించి... అలయించి వారీమెను విడచిపోయిరి. వారి నేస్తము మేలైనది గాబోలు... ఇప్పటికిన నరిగిన... హుం. ఎన్నిమారులైనది యిట్టి తరుణముల నిరాకృతి! ఇంక నివ్విధము తగదు... శపింపదో... తరుణులు తరుణానురాగబద్ధులుగదా... అని చెంతనిలచిన...

క॥ వలచినబిలచును, తేనియె । డల దిట్టుంగాన నిపుడుడాయంజన దె
వ్వలనను లాభంబుండదు । నిల్లవని మనసీవిధమున నెఱియుంగాదే॥

ఆ॥ ఎక్కడ వానివయఃపరిపాకము -
ఎక్కడ నాతలపు యీధర నెక్కడ నావలపు

1. ఆరూపమునకు నాపాపమునకు-
ననుకూలతగలదా హరికృపవలదా-
ఏరీతిని నేనీయార్తినోర్తు-
ఎన్నడు ధృతిగలుగు నైతతొలగున్॥

2. సారతరవిశాలవక్షుడున్
చారుచక్షుడున్ సరసోదారుడు
ఆరమణీమణి యదృష్టమదేమో
ఆడబోవుతీర్థ మెదురై నిలచె॥

నిజముగ నీశ్వరునిసంకల్పమున గలదు గనుక నే యీమెకీసిద్ధి. ఎన్నాళ్ళకు నాకు దగినవాని దర్శనము లభించెనని యెంత యువ్విళ్ళూరుచున్నదో? నే నేమో భ్రమపడితినిగాని అలతాతన్వి వానియెదుట శృంగారరసము నను భావవిభావాదుల వివరింపుచు నభినయించెనా వాని జన్నిదములేమగునో, శ్రోత్రియత్వమెందుండునో, నేనింక నిట్టిచోట గ్రుక్కిళ్ళు మ్రింగుచు, వెక్కిళ్ళు వెట్టుచు, కన్నీరుజిమ్ముచు గూర్చుండవలసినదే...ఇంకను మిట్టిపడు మీలవంటిచూపుల నద్దెస ప్రసరింపజేయునేగాని మరలిచూచుట లేనేలేదు. అనురాగము లేదా...లేనియెడ నప్పుడే యేదో సమాధానము చెప్పి పంపియేయుండును. ఆవీల, ఆచెలువము, అనురాగబద్ధములే కానిచో ఈపాటికెంతదూరమున నుండెడివో నేనెన్నిసార్లనుభవింపలే దామె యప్రసన్న చిత్తవృత్తి?

మ॥ అనురాగాన్విత వీక్షణావితతి నొయ్యారంబుగానిల్చి వి
ప్రనిరుద్ధాచలమానసాంబురుహయై పల్మారు బుల్కల్మెయిన్
జెనుపారన్ రచితానురాగ వివృతోర్విబద్ధ నేత్రాబ్జ సం
జనిత క్రీడలనుల్లసిల్లుఁ గుసుమేషాక్రాంత సుస్వాంతయై॥

ఇన్నాళ్ళకు పరునియందాసక్తయై యిట్లుండ నిదియే మహాభాగ్యముగా సంతోషించుచున్నాను. తనుద్యుతి యెంత హెచ్చెను? సాంగోపాంగముగా శరీరమునకు క్రొత్తశోభ గలుగుచున్నది. పోటువుడుచు సంద్రమునలె క్షణక్రమముగా సాంద్రమగుచున్నదిగదా ఆశోభ... ఇప్పుడు ఈమె శోభనాంగి...శృంగారచేష్ట లారంభమైనవి.

శా॥ గోటంగోతులు త్రవ్వుచున్నది. మనోగోళంబునందేమి యా
రాటంబున్నదియో స్మరుండెటులుఁగు భారంబేమి లేకున్న వీ
క్షాటంకారముచేత నీయెడల సాకారాబ్జగేహాక్రియన్
నీటున్ దీటుచు నింతివానియెదుటన్నిల్వంగ దానొప్పు నే॥

నేనును ఇంతయో అంతయో పున్నెమొనరించినవాడనే. కానిచో దైవము నాకీ శృంగారమంగళాంగి నీవిధముగ గనబఱచునా?

...మరల యథాస్థితికి వచ్చినాను... నాకు దైవమా... దేవుడును లేదు. దేవతయు లేదు. ఇంక నాకెక్కడిలోకము... ఆవంకచూచిన నెంతయు సిగ్గగు. ఇట్టివారింజూచి యెవ్వరు నూరకుండజాలరు... అదిగాక సంపూర్ణయవ్వనవిలాసభాసురయు, కళ్యాణమాసించినదియు నగు నీయువిద వీని నొకపట్టున విడచునా? ఆతండుమాత్రము కడచి వెళ్ళియెచటునా? ఇంక నేనేల యిరదుండవలయు. కాని ఆ శృంగారరంగము చూచితీరవలె. ఆ పారుడు,

ఉ॥ కుందనపున్ స్వరూపమునకుం దళుకొత్త మెఱుంగుతీవయై
కందోవముందు నిల్చెఁ దమకంబున నాసతిమేన జెమ్మటల్
గ్రందుకొనన్ మొగంబున నలంతనటింప సమస్త దేహము
స్పందమనోజ్ఞతన్ బొదల, వానియదృష్టము చాటుచుండెడున్॥

ఆహా నాయవివేకము. నాయారాటమున నేనుంటిని. వారేమియొడఁబడికలు చేసుకొనుచున్నారో.

(తెరలో) ఓహో! నీవే నీతిమంతుడవు లోకమునందు; ఏమిపలికితివయ్యా బాపడా చూడు.

చ॥ వెలివడెనే పరాశరుడు విజ్ఞుడు యోజనగంధి కూటమిన్
కొలమున దక్కువయ్యెనె శకుంతలగాంచిన కౌశికుండు పో
వలసెనె దేవనాథుడు దివంబుత్యజించి యహల్యగూడి; యె
వ్వలన భయంబునీకు సురభామల నేస్తము పుణ్యమేగదా॥

చిత్ర—ఊఁ హుఁ కొంత గ్రంథము జరిగినది. ఈతండు మనుష్యుడు. వ్రతబద్ధుడు— ఇది గంధర్వాంగన. స్వేచ్ఛావిహారముగలది— (కొంచము దృష్టి నిగుడించి) వీరికి దాంపత్యమా. ఈతండు భూసురప్రవరుండు. సాధారణముగ నీకూటమి కియ్యకొనడు. కాని ఆవనిత యసామాన్య ప్రతిజ్ఞగలది యగుటచే శంకింతును— ఈతనినిమాత్రమేల శంకింపరాదు. నిజముగా నాపరాశరునికంటె పరంనిష్ఠగలవాడా. కౌశికునికంటె గట్టిపట్టుదలగలవాడా— వీరెల్లరు

ఉ॥ నీకులుపల్కినంతనె పునీతులె శ్రోత్రియరూపమున్న వి
ఖ్యాతులె ధర్మమూలమున, నన్నిమతంబులు నన్నిధర్మముల్
వేతరలున్ విలాసవినివిష్టమనోహర రూపవైభవ
ఖ్యాతలనిట్టి రామల దృగంచలవల్లుల దూలిరేనియన్॥

ఇంక నొక్కయామము గడువుగలదు. తరుణవయస్కుడును తరళాయతలోచనుడునగు నీతడు లోబడెనా! నాగతియేమో... చెప్పలపాలో పుట్ట

...పాలో... అయినను మనుజులు దేహముండగా నిట్టికార్యము పాపభీతివలన నొనరింపరు. మఱియు నీతడు,

గీ॥ భూసురుడు గృహస్థాశ్రమ భాసురుండు
పండితుడు సమస్తసుగుణ మండితుండు
రూపగుణశీల విద్యాకలాపయశుడు,
నాధశనుబట్టి వినక జనంగలాడొ॥

ఓహో చిత్తవైకల్యము... వీని ధర్మలౌల్యము... మనోనైర్మల్యము... ఇదిగద నా భాగ్యదోషమును సూచింపవలయు... దురాశాబద్ధుడిట్లే... పలువిధాలోచనలు సేయును... డోలాందోళిత మనస్కుడనగు నేనింకేటికి... వెఱ్ఱిహృదయమా ఇంక చనుము. పరితాపము మానుము. నీయాసతీరదు. మరలి నీగతి జూచుకొమ్ము.

గీ॥ నీవువలచిపిలచిన వినిర్మలాంగి। యొక్కనింగోరి మాటాడుచుండ నెదుట
పలువరింతువె సిగ్గర పలువిధముల। కలువరించెదు చందాన గడచునిచట॥

వలదింక. సుఖమో. దుఃఖమో. నీయింటనే నీకు ప్రాప్తించుబొమ్ము. పొమ్ము. కలతజెందిన నేమిఫలము. ఇంతగా నాదైవమునైన స్మరింపవు. ఈ పాటు పొరబాటు. (నడచి) అయ్యో యేల యీతడబాటు... ఇంత వెడగు దనమా..., అదేమో... వినవలయు.

(తెరలో)

క॥ ధర్మవ్రతుండ, విధిహిత। కర్మాచరణుండ బత్నిగలదింటను ప్రా
క్కర్మ నను నిటకు దెచ్చెను। నిర్మలమతి నన్నువిడువ నేరవయ రే॥

చిత్ర—(ఊపిరిపుచ్చుకొని) ఇంకను వీరికి పొందు పొసగలేదు మేలే. అంత భయమిప్పుడులేదు. ఓ భూమీసురముఖ్యా నీకు వేయినమస్కారములు. నిన్నెంతయైనను కీర్తింతును. జరామరణంబులులేని గరువంబున నప్సరోగణము లే భయమునులేక సంచరింతురు... మనుజులు ధర్మాసక్తిగలవారు... నిన్ను దేవతలుమెత్తురు... సుఖమాసించి నెద్దసుద్దుల తెన్నువిడచితివా నీవుచెడి నన్ను జెరిచినవాడవగుదువు... నీచనవలయు తెరవునైన నెఱుంగను... అదియు భాగ్యదోషమే. ఆర్యా సకలకలుషహరణశీలమైన నీమూర్తిని భంగపఱుపకుము... నిఖిలాఘవిధ్వంసకమైన వాగ్వైభవమునకు హాని గలిగింపకుము... నీ యాహుతుల నుజ్జ్వలజ్వాలాప్రభావుండగుచుండు నీ గార్హపత్యాగ్నియైన నిన్ననుగ్రహింపగలడులే...

ఓ, వరూధినీ, నీప్రభావము మొక్కపోయినది గాబోలు... నేబిలచిన పలుకవో, నేవలచిన దలకెదవో, ఊఁ హుఁ ఇదిమేలుగాబోలు...

నన్నెంత పరిహాసముపాలుచేసితివో నీవు నంతయైతివి.

ఉ॥ ఇస్సిరో యీ మొగంబునకు నీతనుదీప్తికి మించు తీవయున్
లెస్సయగున్విలాసవతి లేజవరాలును నేలయంచు నన్
గస్సున గొట్టివచ్చితివిగా యిక నేమివచింపనోపె దం
భస్సునబుట్టినట్టి గరువంబు నరుండడగించెగా సతీ॥

ఇంకనైన నీకెవ్వరుగతియో తెలిసెనా... మతిమరలించుకొందువా!... కను వానికొరకే పలువరింతువా...

(తెరలో) గీ॥ ఎంతప్రతిమాలుచున్నను నేవగింతు
సుంతదయజూడ వింతగా పంతమేల
నీవువిడచిన కాలుని నేదలంతు
ప్రాణములు దిగిచికొనిపోవంగనింక॥

చిత్ర—అబ్బో! యేమిసాహసము మరణింపజాలినను మేలే... తెగువగలదు గాని తెగువకుదగినఫలము నీవశమునన్నదా? నావశమున నున్నదా? కాలునివశమున నున్నదా? చివరకు నాగతియే నీగతి. దైవమే నాడు నన్ను నీదెస దలపుకొలిపెనోగాని మన మిరువురము నొక్కచిక్కున్నారము. దైవమీవిషయమున నెట్టిపరిణామము గలిగించునో,... అయినను నీవొక ధర్మమవలోకించిన బాగయ్యెడిది.

శా॥ గంధర్వక్షితి నేలువాడను నిశాకాంతుండ రతీకాంతు నే
నంధీభూతులజేయనోపుదు నటంచార్జించితింగీర్తి, నీ
వంధ[illegible]కియ నన్నుజూడవయొ నాయాలాపమాలింప వే
బంధుప్రీతియుగాంచవైతి వది విప్రప్రీతితో దీరనే॥

...స్మృతినాశించువరకు వచ్చినదిగద! సరే ఇంకను గొంత వేచియుండిన నేమగునో...(ఆశ్చర్యమున) ఆ! ఎంతధీరవృత్తి యెంతసాహసము ... ఓహో బాడబుని శాంతస్వాంత ప్రభావము; ఓసి తెగవరీ! ఎంతయా తురతనుంటివి... పాపమాతని నెంత యవస్థ పాలుచేసితివి...ఇస్సీ! గంధర్వ సరసమిట్టిదనియు, గంధర్వాంగనలవృత్తియిట్టిదనియు మనుష్యులు నవ్వికొందురనియైన దలంపవైతివి,

ఉ॥ అతడాయాసపరంపరాకలుషితుండై మార్గమాసింపగా
నతులార్తింబడి నీవు వానిచెలువంబాసించి పైకొందువే
గతి? నీ బంధురగంధలేపములచే; కామాతురాణాంభయం
నతు లజ్జాయనుపల్కు వానియెదుటన్ తథ్యంబయన్పించుచున్॥

ఇట్టి నిన్ను మోసగించుట కెంతగావలయులే. కానీ నీప్రయత్నమున నీవుండుము. నాకర్తవ్యము నేయోచించుచుందును— అన్నా, నాచిత్తక్షోభ! ఇం

నేను స్వరూపముగ గంధర్వుండను. దివ్య తేజమునకై యింతపాటేల? భ్రమ!

"చతుర్భుజంబులు" (నీటఁజూచి) సరియే భేదముండునా లేదు లేదు.

"విశాలమువక్షము కేలుదోయి" (చూచుకుని మురియును) ఆ! భేదము లేదు. అదిగో నా రూపము నాయెదుట గట్టినట్లు గనపడుచున్నది.

"రుద్రాక్షులకంఠసీమ" (కొన్నిటి నేరి మాలగా ధరించి)

"విపులాంగముజుట్టిన కావివస్త్రముల్"...అహా! మనసిజుడెంతవాడు. ఎట్టివానినైన వివేకహీను నొనరించును. వెన్నునంతవా డవసరము రాగా నా మదియయ్యె నాకిద నేల తగదు.

"అక్షయకాను వైభవము...ఆహా విధిగూర్చె నదృష్టవంతుడన్"

నేనిప్పుడుగదా సిద్ధిబొందిన గంధర్వశ్రేష్ఠుండను అనుమానాస్పదముగు నేమియు నిందులేవు...మోసము ముందేలేదు. సర్వాడియు ననుకూలముగ నేయుండె. ఇంక నేనే ప్రవరుండను. ప్రవరుడేయేను...(ఆచమించి) ఇంక శుచి నైతిని. అనలుని ప్రతిష్ఠించి యనురాగఘృతమున, నాహుతులు వేల్చి దైవతమును సంతృప్తిపరతు...ఆ ప్రవరునిపోక నీమె గుతితించి నన్ను శంకింపదు గద...అదెట్లు మూర్ఛిల్లిన దీనికేవిధి తెలియగలదు.

(తెరలో) రావమ్మా మనోహరీ ఈమె యెట్లును యీచోటువిడువదు. ఇంచుక నిదురించిన గాని ఈమెకు శాంతము గలుగదు. ఇంతలో మనము జలకమాడి పూవులు కోసికొనివత్తమురమ్మా,

చిత్ర—ఈశాను విడచినది. నాప్రయత్నమింక నెరవేరగలదు...పాపము వంతచే నాకాంత నిదురించుచున్నది.

క॥ దరిజేరి మోమునిమిరియు
కురులొత్తియు, చెమటదుడిచి కొంగున నాదు
స్తనతాప మెడయ జేతవి
సరుమున మతియెద్దియైన సలుపజనుదునా॥

అటుగాక.

ఉ॥ చిమ్ముదు నామెలంతపయి శీతలవారి యొకింతదవ్వునన్
నెమ్మి నినిల్చి; రవ్వదున నిద్దుర దేరగ పుష్పగుచ్ఛముల్
సమ్మతిపూదుమారమున చానశరీర మలంకరింతునా
కొమ్మ మెలుంగు కన్నుగవయున్ వెసనగ్రము సుంతపూతునా॥

...ఓహో హృదయమా ఎందువలన నీవింత తత్తరపడెదవు... ఆమె హృదయము సమగ్రమము నెఱుంగక యిటు సేయతగదు... ఆకొమ్మ నిదుర రాక యిటునటు దొరలుచున్నది... ఓ హంసతూలికాతల్పమా? ఓ చంద్రకాంతశిలారత్నమా మీపున్నెమెంత యందు... సుకుమారాంగకముల రాపు

న నెంతయుల్లసిల్లువారు! నాకట్టిపున్నె మెన్నడో...

(తెరలో) హా ప్రవరా. ధాత్రీసురవరా! మరల నీవెన్నడు నాకంట బడుట. స్వాహా వల్లభా! నీవు నావాల్లభ్యమున కెట్లుడ్డము రాగలిగితి. నీవు సురలకును, నందువలన మాకును ప్రియతముండవుగదా!

చిత్ర—(ఏదయిడి) ఆ. సుంత యూపిరివచ్చినది...ఇంక నానాటకమున నుపక్రమింతు... (ఎలుగెత్తి)

గీ॥ శాలివాహనన్ దయమాలియకట
గహనములపాలుగావించి గాడుపఱచి
ముద్దుపత్నికి నన్ గన్న ముదుసళులకు
దూరమొనరించి తేమిచేతును మహాత్మ॥

(అటుచూచి) ఆ! కొంత మేలే... వీనులుసిక్కించి వినుచున్నది...

ఉ॥ "హా యెటులెంతవందు నెదురా తలిదండ్రులు" లేచికూర్చుండె... పాపము! నిరాశచే గృశించియున్నది

"సత్ని యెంతగారో యునో" కన్నులెత్తి యిటునటు చూచుచున్నది

"దివ్యసంతతి యెఱుంగక నాగతి యెందుజేరునో" బాగుగా తెలివి తెచ్చికొని యెంత శ్రద్ధనవలంబించినది.

"సాయనికూర్మి జూచు జనవారము నన్నెటు సంశయించునో" ... నిలచి పలుకంకల బరీక్షించుచున్నది.

"సాయముసేయవైతి సురసత్తమ! నేనెటువోవజాలుదున్"... కొంతవికాసము వహించెనుగదా ఆరమణిశరీరము ... కానిమ్మిక నేనీ యనలమును గాంచిచన్నవాడనే...

గీ॥ నిన్న నిన్నినాళ్ళు నిలయమునంజేర్చి
పూజసేయఁ గరుణపూనవైతి॥
వీతిహోత్రనిన్న వీడి నేనింక గం
ధర్వసతిని జేరదలతువేలతు॥

(తెరలో) తథాస్తు! తథాస్తు!

చిత్ర—ఆహా! దివ్యమై యపూర్వమైన యశుపశ్రుతి. అభీష్టదమై యమోఘమైన యాశీర్వాదము కంఠస్వరముచేతనే నేప్రవరుండని నమ్మినది... కాంత వదనమోము వికసించిన తమ్మియైనది. రూపమును యథాసిద్ధముగనే యూహించును. అయిననేమి ఇంకను నగ్నిదేవునే ప్రార్థించుచున్నను ... లేనిపోని యనుమానము నన్నింకను బాధించుచునే యున్నది.

శ్రీరంజని—ఆది

ప॥ మారుబల్కవేమిరా - మాననీయ - హావ్యవాహన॥

అ॥ నేరమేమో తెల్పరా - నిన్ను నమ్మినవాడరా!॥

1. సారములగు దధిఘృతములను నిన్ । సంతృప్తిపరుపలేదరా ।
వేరు దైవము లేదురా - మది - వేరు సేయక బ్రోవరా॥

2. ఆస జెందెద నేడురా - నా - యాసభంగంబయ్యెరా । భాసమాన
విలాసస్వాహా భామినీధవ కావరా॥

(తెరలో) ఓహో ఇంకను అగ్ని సంతర్పణవాంఛ తీరలేదు... ఇందుకు గలదుగదా... అగ్ని...

చిత్ర—సంపూర్ణముగ ఫలించినది నా ప్రయత్నము. ఇత్తరి నే దత్తరపడక సమ్మతి కానిదరి నత్తిల్లి నరుగవలయు. ఇప్పటికిన నందరికి శరణార్థినై గల పరితాపము విన్నవించినంతనే నమ్మి ననుచేపట్టునా... ఆ చేపట్టుటకేమి సంశయము. వాడినదాని మొగమొకింత మెఱుగువారినది. క్రుక్కిన శరీరము చేవగన్నది. ఒకవేళ యిప్పుడుచని చెంతనిలచినను వెనుకటిపాటెల్ల స్మరణకు దెచ్చికొని

సీ॥ గతినీవె యన్న నా గతియెవ్వరను నేమొ యుపచారమొనరింప కుపిత యగునో । దిక్కు జూడుమన నా దిక్కు రాకుమనునో క్రమ్మిక్కిన దయదిగద్రొక్కునేమొ । కృపజూడుమన నగ్ని కృపజూచునను నేమొ చెఱగుపట్టునెడ గసరెడు నేమొ । ఆదరింపుమటన్న నదేదారియను నేమొ గడ్డముపట్టినన్ గసలు నేమొ॥ గీ॥ చెలియి దేమియన్నఁ గఠినచిత్తయనునో
అర్థినై నిల్వఁ గేల్దోయి యడ్డమిడునో
మునుపటియలంత నెపమిడి ముద్దరాలు
నన్ను నలయింపజనునో ప్రసన్నయగునో॥

(చూచి) ఇప్పుడుగదా నే నార్తి దొలగినవాడనైతి కొంగుకొన కొనగోటం బట్టి ముడియవడిన కురులతో నల్లనల్లన నడుగులిడుచు మత్తమాతంగము తెఱంగున నాతొయ్యలి బాపనయ్యకై యిటు వెదకికొనుచు వచ్చుచున్నది. ఎన్ని వేసముల వేయనూహించితిని? కాని ఇట్టి తరుణములభించలేదుగా ఇయ్యెడ నే భద్రము సేకూరినవాడనైతిని. ఓవరూధినీ నేను నీయెడ కడు నపరాధిని.

ఉ॥ నీచెలువారు సంకుమదనిర్మలపంకము మేననంటగా
నోచెలి మచ్చుమందున వియోగులు గుండుతెఱంగునన్ సదా
లోచనియట్టులుంటి నిను ద్రోసిచనన్ దెరవెద్దిలేక న
న్నేచెడు దుస్తరాగ్నులకు నీయునుస్సున్నకి నీకు దక్కితిన్॥

(తెరలో) ఎంతకంతయు నున్నదిలే. గడచిన విషయము మరువకుము.

చిత్ర—ఊ. హుం ఉన్నదీ? అయిన నేమి అదియు పదివేలకు మేలే...

అహంకారమున నిన్ను బాసిన ఫలమనుభవించుచుంటిని... అయ్యో ఏవగించి నన్నేమందువో... ఏమో నీతులుగ్గడించితిని... ఎంతచేయెత్తి వ్రుకుతువో... నిన్నెంత దెగడి నేనింత చెడితిని... దూరము యోచింపనైతిని. నేరము శమింపవలయు.

(తెరలో) నిజమో కాదో! భ్రమపడితి నేమో యనుకొంటిని వాగ్వైభవముచేత నేకాక వయోరూపవిభవములచేత గూడ వీడు నాకునే హాయండే...

చిత్ర—(విలాసవంతుడై) నాపున్నెము ఫలించినది. అదె నా నోములపంట. కామరూపధారణవిద్యయందును నే సిద్ధిగన్నవాడనే— అన్నన్నా కనకలతిక లేగొనసియాడ పెండ్లినడకల నీదెసకే వచ్చుచున్నది.

క॥ అడుగున నామడనడచిన
వడువున దడబడుచు నాల్గువంకలగనుచున్
వెడలెడి నిట్టూర్పులతో
పడంతి పడిలేచుచు నిటువచ్చు నయారే॥

(తెరలో) క॥ ఈ కాననస్థలంబుల
నేకతము జరింప నేరరెవ్వరు నీకీ
సైకతములు తగవటరా
ప్రాంకట భూమీధర ప్రవాసహితమతీ॥

చిత్ర—పోనీ నన్ను కొండవానినిగా నిందించినను సరే. నన్ను చేపట్టినం జాలును కొండంతవాడనగుదును— ఇంక నే శంకింపబనిలేదు. అదిగో నాభాగ్యలక్ష్మి నాయొడింబడనున్నది.

(తెరలో)

మ॥ అకటా వందురుచున్నదానర! మదీయాలాపమాలింపరా
ప్రకటస్నేహవరప్రభావమున నాభాగ్యంబపై యేలరా
సికతస్నిగ్ధ మనోజసంగర సభాసీమల్ గదా యివ్విన
మ్మిక సేవింతును నిన్ను నిందు ననుబ్రేమింపంగ నింకేలరా॥

చిత్ర—చిత్తమా యిక శాంతింపుమా. యూపరహితుడా యిక సంతసింపుము. నీపని నెరవేరినది. నాకోరిక దీరినది. కానిమ్ము అవ్వలివిషయము యోచింతునుగాక. ఏ సమయమునకు దగినయుక్తి ఆ సమయమున నేతోచగలదు. ఆ.—

ఉ॥ ముందుగ నాసతీమణి యమోఘగతిన్ నను బేర్మిఁజూడ బ్రా
లుందగు నామె కట్టెదుట మ్లానశరీర సమాదరింప నీ
ప్పుందగు రీతి జెప్పి ప్రతిదివంబున లేని సుఖంబు లింతలో
బొందెదనడిందినదిది జన్మఫలముల్ ప్రియమూరగ గాంతునెంతయున్॥

ఓహో— ఎన్నటికబ్బినది— ఎంతకాలము శ్రమపడితిని— ఇంతయోర్పు మరల గలుగదు— ఎన్నిమాయలు ఎన్నియుక్తులు— ఎన్ని పన్నుగడలు ఇంతకు నా ప్రవరుని యనుగ్రహము నన్ను గడతేర్చినది నాభాగ్యరాశి యీ బుధ ప్రవరుడే. వాడు మరువదగని మానవశ్రేష్ఠుడు. ఓగుణరాశీ నేనింక నయింతిం జేపట్టి,

మ॥ సికతశ్రేణుల నుల్లసిల్లునెడలన్ జెన్నారునుద్యాన వ
ల్లికలన్ దాగిలిమూతలాడునపుడున్ రేవెల్లుజాబిల్లి నూ
త్నకధాళిన్ బాలుపారు నత్తరిని— గుప్తక్రీడలందక్క— ని
న్నకలంకప్రభ నేదలంచెదను నీవైయుందు వేభంగులన్॥

నీ స్వరూపముచేత నే నేధన్యుఁడనైతి. నీమూర్తి త్రిమూర్త్యాత్మకమైన శుద్ధ తేజమునెల్లవేళలను నాకు స్ఫురింపజేయును. ఇఁక నాకేమిగావలయును? నీయనుగ్రహమున నిట్లగుఁగాక,

శా॥ సద్ధర్మంబుల నుల్లసిల్లుచు జగత్స్వాస్థ్యమ్ము సిద్ధింపఁగా
బుద్ధుల్ విద్యలు వర్ధిలం గొలుపుచున్ బూర్ణప్రభావంబునన్
శుద్ధశ్రోత్రియవృత్తి సత్వవిభవజ్యోతుల్ జగంబందు సం
బద్ధంబౌనటు నీవలెన్ ద్విజతతుల్ భావింత్రు గాతన్సదా॥

అదిగో ఆసుందరీ తిలకము; నేనింక నీయెడఁ దామసింప దగదు.

కాంభోజ—రూపకం.

అంగనామణీ - ఇదెవచ్చితి - నిదెవచ్చితి - భంగపడక నిలువుమీ ॥అంగ

1 అంగజభవతాపమున నాతురమునను వన్నెచెడితి - హా - గహనము చరవెదలితి - హా ॥గహ॥

పొంగుచు నిఖిల సౌఖ్యమ్ములంగనెదిక సంతసపడు॥

2 మంగళమ్ము సమకూర్చెన్ - మాధవుడార్తియుఁదీర్చెన్ - చెంగట నిను నను జేర్చెన్ - సేమము మనకొనగూర్చెన్॥

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

సంపూర్ణము.

శ్రుతి ధర్మ సంజీవని

శ్రుతి విహిత వర్ణాశ్రమధర్మ తత్పరులగు భారతీయులను వ
సంకరులను జేయ నెంచి బ్రహ్మసామాజికులు, ఆర్యసామాజి
లు, దివ్యజ్ఞాన సామాజికులు, వంచకయతులు సంస్కారప్రియ
లు చేయుచున్న శాస్త్రాచార లోకానుభవ విరుద్ధబోధలను ని
సించి, శ్రుతిధర్మ రక్షణము చేయ "శ్రుతి ధర్మ సంజీవని" య
పేర నొక ముద్రాక్షరశాలను స్థాపించి యందు బైపేరనే వ
శ్రమధర్మ పక్షమున వాదించు పక్షపత్రికనుగూడ తెలు
భాషలో వెల్లడించుచున్నవాడ. గాన శ్రుతి ధర్మ ర
సక్తచిత్తులగు యాంధ్రసోదరులెల్లరు సర్వవిధముల దో
డి స్వధర్మాభిమానమును వెల్లడింతురు గాత.

పత్రికా ప్రధాన పోషకులకు సం॥రం చందా రు	12—0—
అనుపోషకులకు	6—0—
చందాదారులకు	3—0—

బెజవాడ,
1920.

ఇట్లు విన్నవించువాడు,
టి. పి. వాకయాజి,
పత్రికా సంపాదకుడు.

10304

10304

END OF
TITLE